ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 116 బుధవారం 18-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



కాజీపేట వైఎస్ఆర్ నగర్ భూములపై పూర్తి ఆధారాలతో వాస్తవాలను వెల్లడించిన ఎమ్మెల్యే నాయిని

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాజీపేట వైఎస్ఆర్ నగర్ భూములు, కాజీపేట చౌరస్తాలో నిర్మాణం చేపట్టిన భవనానికి సంబంధించిన అంశాలపై ఇటీవల బీఆర్ఎస్, బీజేపీ నాయకులతో పాటు కొన్ని హైదరాబాద్‌కు చెందిన యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఆరోపణలపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేటలో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి ఆధారాలతో స్పందించారు. సమాచార హక్కు చట్టం (ఆ×) ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల నుంచి సేకరించిన పత్రాలు, రెవెన్యూ రికార్డులు, భూముల వివరాలు, అనుమతులకు సంబంధించిన డాక్యుమెంట్లను మీడియా ముందు ఉంచుతూ పలు కీలక అంశాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసుల సమస్యపై గతంలోనే సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించానని, మరింత సమగ్ర సమాచారం కోసం మరోసారి దరఖాస్తు చేశానని తెలిపారు. రెవెన్యూ, కుడా, మున్సిపల్ కార్పొరేషన్ తదితర మూడు శాఖల నుంచి పూర్తి డాక్యుమెంటేషన్ సేకరించిన తర్వాతే ప్రజల ముందుకు వాస్తవాలు తీసుకువస్తానని స్పష్టం చేశారు. తాను ఇప్పటివరకు ఏ అంశంపై మాట్లాడినా ఆధా రాలు, అధికారిక రికార్డుల ఆధారంగానే మాట్లాడానని, ఊహాగానాలతో ఎప్పుడూ ఆరోపణలు చేయలేదని పేర్కొన్నారు.వైఎస్ఆర్ నగర్ భూములకు సంబంధించి ఇరానీ కుటుంబానికి చెందిన భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలోకి రావడంతో అప్పట్లో కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు.ఈ మేరకు న్యాయ స్థానాన్ని ఆశ్రయించినట్లు వివరించారు.

ఈ కేసు న్యాయపరిధిలో ఉండగానే 2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో,అప్పటి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సమయంలో, సదరు భూములను నాలా కన్వర్షన్ చేసి ఇరానీ కుటుంబ సభ్యుల పేర్లపై ఎలా నమోదు చేశారనే అంశంపై ప్రశ్నించారు. 2018 వరకు సీలింగ్ భూము లుగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న భూములు 2019లో ఏ విధంగా మార్పులకు గురయ్యాయో అధికారిక పహాణీలు, ఇతర రికార్డులతో సహా మీడియా ముందు ఉ ంచినట్లు తెలిపారు. ఈ భూముల వ్యవహారంలో గుడిసెవాసుల హక్కులకు సంబంధించి కూడా సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కాజీపేట చౌరస్తాలో నిర్మించిన భవనా నికి 2017లో అప్పటి కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి రెసిడెన్షియల్ భూమిని కమర్షియల్ అవసరాలకు అనుగుణంగా ఎలా మార్చారని ప్రశ్నించారు.మీ హయాంలో వైయస్సార్ నగర్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసి ఇప్పుడు దొంగలే దొంగలు అన్నట్టు మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు.భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, సెట్‌బ్యాక్‌లు,నిర్మాణ మార్పు లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓ) మంజూరు వంటి అంశాలపై కూడా పత్రాలను మీడియాకు చూపిస్తూ వివరించారు.

ఈ వ్యవహారంలో రెవెన్యూ, కుడా, మున్సిపల్ కార్పొరేషన్ శాఖల రికార్డులను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉ ందన్నారు.వైఎస్ఆర్ నగర్‌లో నివసిస్తున్న పేద ప్రజలను ఎవరూ ఇబ్బంది పెట్టకూడదని, ఏ ప్రభుత్వ శాఖ అధికారులు కూడా వారి



జోలికి వెళ్లి అనవసరంగా భయాందోళ నలకు గురిచేయకూడదని అన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడ 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల ప్రశాంతతకు భంగం కలగకుండా చర్యలు తీసు కోవాలని, బయట వ్యక్తులు వచ్చి వివాదాలు సృష్టించ కుండా చూడాలని అధికా రులను కోరినట్లు వెల్లడించా రు.హంటర్ రోడ్డులో శిల్పా రామం లేదా ఇతర పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్న సమయంలో, తనకు సంబంధం లేని వివాదంలోకి తనను లాగేందుకు మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అనుచరులు రాత్రికి రాత్రే విగ్రహాన్ని తీసు కొచ్చి ఏర్పాటు చేశారని ,మళ్లీ అదే విగ్రహాన్ని వారి అనుచరులు ధ్వసం చేశారు.ఈ ఘటనకు సంబంధించి అక్కడి సీసీటీవీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలు ఉన్నాయని, వాటిని కూడా మీడియాకు అందజేస్తానని తెలిపారు.మతపరమైన అంశాలను రాజకీయ ప్రయో జనాల కోసం ఉపయోగించు కోవడం సరికాదని పేర్కొన్నారు.

కూడా భూముల వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని వరంగల్ బస్టాండ్, స్టేడియం అభివృద్ధి వంటి ప్రజాప్రయోజన కార్య క్రమాలకు వినియోగించాలనే ఆలోచనతో సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. అయితే ఈ అంశాన్ని కూడా తనపై రాజకీయ ఆరోపణలు చేసేందుకు ఉపయోగించు కున్నారని అన్నారు. గతంలో ఈ భూముల వేలం గురించి చేసిన ప్రచారం, వాస్తవంగా జరిగిన ప్రక్రియలను ప్రజలు పరిశీలిం చాలని కోరారు.రాజకీయ విమర్శలు,వ్యక్తిగత ఆరోపణ లు ఎన్ని వచ్చినా తాను వాటికి భయపడేది లేదని, ప్రతి అంశానికి సంబంధించిన అధికారిక రికార్డులను సేకరించి ప్రజల ముందుంచుతానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తనను వ్యక్తిగతంగా విమర్శిస్తూ అసలు అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ నగర్ భూములు, కాజీపేట చౌరస్తా భవన నిర్మాణానికి సంబం ధించిన పూర్తి సమాచారాన్ని ఆదారాలతో ప్రజల ముందు ఉంచుమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయశ్రీ రాజాలి,తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, అబూబకర్, గుంటి కుమార్ సీనియర్ నాయకులు అంకుష్,సమత రాజు,పల్లకొండ సతీష్,డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు మరియు నాయకులు ,కార్యకర్తకు పాల్గొన్నారు.

దివ్యాంగుల పునరావాస కేంద్రానికి దుస్తుల వితరణ..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

అన్ని అవయవాలు బాగుగా ఉండి చక్కటి జీవితాన్ని అనుభవిస్తున్న మనకి ఒకసారి దివ్యాంగుల పునరావాస కేంద్రానికి వెళ్లి చూసినట్లయితే వారు అనుభవిస్తున్నటువంటి జీవితం మనకి తెలుస్తుందని, వారికి ఏదో రకంగా సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నానని సామాజిక కార్యకర్త యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు, వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మంగళవారం ఓదెల మండలం కనపర్తి గ్రామానికి చెందిన భోగ వేణు అనే వ్యక్తి తన వద్ద నిరుపయోగంగా ఉన్న దుస్తులను పేదవారికి ఇవ్వాలనే సంకల్పంతో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ను సంప్రదించగా వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రానికి తీసుకువచ్చి రాజ్ కుమార్ సమక్షంలో వాటిని అందించారు. ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ... దివ్యాంగులకు ఎంత చేసిన తక్కువేనని, ప్రస్తుతం ఉన్న చలి తీవ్రగాకు దృష్టిలో ఉంచుకొని వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం లేదా స్వెటర్లు అందించడం చాలా ఉత్తమమని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వీరికి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరుతున్నారని అన్నారు... ఈ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

చెస్ అనేది అనేక ప్రయోజ నాలు అందించి మేధోసంప తిని పెంపొందించే మనో హరమైన క్రీడా అని ఈ క్రీడను క్రమం తప్పకుండా ఆడడం వల్ల కలిగే ప్రయోజనాలు అధికమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి (హై) లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అభయ్ రామ్, 6వ తరగతి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంబంధాలు మెరుగుపరచు కోవడంలో చెస్ క్రీడా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి రోజు కొంత సమయం చెస్ ఆడడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా భగత్ నగర్ లోని మల్లమ్మ మార్కెట్ వద్ద చైతన్య క్లబ్లో గజ్వేల్ చెస్ అకాడమీ మరియు విశ్వ నాథ్ చెస్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందిన జి.అభయ్ రామ్, 6వ తరగతి, అద్భుత ప్రదర్శన కనబరచి 9వ స్థానాన్నికైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో గజ్వేల్ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు



సైతం ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు. విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, రాష్ట్రస్థాయిలోనూ అత్యు త్తమ విజయాన్ని నమోదు చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉ పాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మండల బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

భారత్ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, దేశానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నారు, ఈ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునే ఉద్దేశంతో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మరియు పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, పలువురు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.

ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ ముందస్తు అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ గౌరవం, సమగ్రతకు



భంగం కలిగించే వ్యాఖ్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు వేగోళం శ్రీనివాస్ గౌడ్,కొల్లూరి సంతోష్ కుమార్, చిట్టవేణి సదయ్య, ఓజ్జా సతీష్, మారం రమేష్, ఈర్ల ప్రశాంత్, మ్యాదరవేణి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కన్నీళ్లు తుడవడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం : మంత్రి వివేక్ వెంకటస్వామి



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి: గత పదేళ్ల నిర్లక్ష్యానికి ప్రజాపాలన ప్రభుత్వం సమాధానం చెబుతోందని, పేదల సంక్షేమం,ఆత్మగౌరవంతో కూడిన జీవనమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మందమర్రి మండలం గద్దెరాగడిలోని ఎన్‌వీఆర్ గార్డెన్‌లో క్యాతనపల్లి, మందమర్రి,మున్సిపాలిటీలు, మందమర్రి మండల పరిధిలోని లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా కొత్త పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుపేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేస్తోందని, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని పేర్కొన్నారు.

పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని వివరించారు. పార్టీలు చూడకుండా పేదరికాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి చెప్పారు.రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, దీపావళి నాటికి రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, రానున్న మూడేళ్లలో మరో రెండు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 800 కోట్ల పనులు వివిధ అభివృద్ధి పనులు,కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రూ. 100 కోట్ల అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నామని, రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని

చెన్నూరులో 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉ ందని, మందమర్రిలో మరో 50 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని చెప్పారు. మందమర్రి ఏజెన్సీ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న,సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆరు ఎకరాల భూమిని కేటాయించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.కొత్త బొగ్గు గనుల వేలంలో గత ప్రభుత్వం పాల్గొనకపోవడం వల్ల ఈ ప్రాంతానికి కొత్త గనులు రాలేదని, ప్రస్తుతం ఆర్కే ఓసీలో కొత్త బొగ్గు గని రాబోతోందని తెలిపారు. దీంతో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గోదావరి పుష్కరాల కోసం రూ. 70 కోట్లతో ఏర్పాట్లు చేస్తున్నామని, బొక్కలగుట్ట,అందుగులపేట, సంద్రులపల్లె, పులిమడుగు గ్రామాల్లో కల్వర్టుల నిర్మాణానికి నిధులు,మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో రూ. 80 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి,రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని, తాగునీరు, సాగునీరు, విద్యుత్‌ను పొదుపుగావినియోగించాలని మంత్రి సూచించారు. విద్యుత్ వినియోగం 33 శాతం పెరిగిందని పేర్కొంటూ, కరోనా సమయంలో ఎదుర్కొన్న సవాళ్ల మాదిరిగానే ఎల్‌నినో కారణంగా వచ్చే కరువు పరిస్థితులను కూడా సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనతో చెన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

మంథనిలో 27న గోదావరి మహా హారతి..

హారతి ఉత్సవ సమితి సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ పెల్లడి



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని ఈనెల 27 శుక్రవారం గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నామని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ తెలిపారు. గోదావరి హారతి ఉత్సవ సమితి సన్నాహక సమావేశం మంగళవారం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించుకుని ఈ సంవత్సర నూతన ఆహ్వాన సమితిని రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా: బోయిని నారాయణ ఆహ్వాన సమితి సభ్యులుగా: కొత్త శ్రీనివాస్ గుప్తా, మేడగొని రాజమౌళి గౌడ్, రావుల సతీష్, కొమరవెల్లి విజయ్ కుమార్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, బోగోజు శ్రీనివాస్ ,కొమరవెల్లి సత్యనారాయణ, నాంపల్లి రమేష్, నూక శ్రీనివాస్,కొమురవెల్లి హరీష్ గుప్తా, నామని నగేష్, గాజుల సురేష్, రాపర్తి సంతోష్, బండారి సునీత, గాదె లావణ్య,కొంజర్ల ఉషారాణి, రేపాల ఉమాదేవి, రావికంటి రేణుక, రాచర్ల తిరుమల తదితరులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కార్తీక మాసంలో మంత్రపురి గౌతమేశ్వరుని సన్నిధిలో గోదావరి నది తీరంలో మహా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈనెల 27వ తేదీ శుక్రవారం నిర్వహించే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని తెలిపారు. వేద కాలం నదులను పూజించే హైందవ సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తుందని ఈ విధమైన పరంపరను 2012వ సంవత్సరం నుండి తెలంగాణ శ్రీశ్రీ కొనసాగిస్తూ వస్తున్నామని అన్నారు. కార్తీక మాసంలో నదిలో దీపారాధన నిండు నూరేళ్లు మాంగళ్యబలం సిద్ధిస్తుందని కుటుంబం సంక్షేమంగా విలసిల్లుతుందని పూర్వం నుండి అనుసరిస్తున్న ఆచార విధానమని అన్నారు.

రాజన్న ఆలయం ఎవరి జాగీరు కాదు..

కోట్లాది హిందువుల ఆరాధ్య దైవం..

బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులు ఆలయ ప్రాచీన వైభవాన్ని, ఆగమ సంప్రదాయాలను, హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొనసాగుతున్నాయని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏడాది కాలంగా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనుల విషయంలో భారతీయ జనతా పార్టీ ఎంతో సంయమనం పాటించిందని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అధికార పార్టీ చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా బీజేపీ కూడా సహకరిస్తూ వచ్చిందని, అయితే అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతకు, ప్రాచీన నిర్మాణాలకు నష్టం కలిగించే చర్యలు చోటుచేసుకుంటుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

గర్భగుడిని ముట్టుకోమని చెప్పి.. గర్భగుడి శిఖరాన్ని ఎందుకు తొలగిస్తున్నారు?

గతంలో ఆలయ అభివృద్ధి పనుల సందర్భంగా గర్భగుడిని ముట్టుకోబోమని, దాని ప్రాచీన నిర్మాణానికి ఎలాంటి నష్టం కలిగించబోమని స్పష్టంగా చెప్పిన అధికారులు ఇప్పుడు గర్భగుడి శిఖరాన్ని తొలగించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని గోపి ప్రశ్నించారు. తాజాగా తమ దృష్టికి వచ్చిన ఫొటోల్లో గర్భగుడి శిఖరాన్ని తొలగిస్తున్నట్లు కనిపిస్తోందని, ఇది భక్తుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు.

అసలు గర్భగుడి నిర్మాణాన్ని ముట్టుకోకూడదని చెప్పినప్పుడు దాని శిఖరాన్ని తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? శిఖరాన్ని తొలగించడానికి ఎవరు అనుమతి ఇచ్చారు? ఈ నిర్ణయం తీసుకున్నది ఎవరు? ఆలయ ఆగమ సంప్రదాయాలను, ప్రాచీన నిర్మాణాల పరిరక్షణను పరిగణనలోకి తీసుకున్నారా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

స్లాబ్ నిర్మాణం వల్ల గోపుర శిఖరం కనబడని పరిస్థితి ఎందుకు వచ్చింది?

ఆలయంలో చేపట్టిన స్లాబ్ నిర్మాణం వల్ల భక్తులు గోపుర శిఖరాన్ని దర్శించుకునే పరిస్థితి లేకుండా పోయిందని గోపి ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా చేపట్టిన నిర్మాణ పనుల్లో లోపాలు జరిగాయా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఉందా? అధికారుల పర్యవేక్షణ లోపించిందా? అనే విషయాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. చేసిన తప్పిదాలను సరిదిద్దాల్సింది పోయి, వాటిని కప్పిపుచ్చుకునేందుకు శృంగేరి పీఠాధిపతుల పేరును ప్రస్తావించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శృంగేరి పీఠం అనుమతి ఇచ్చిందని చెబుతున్న అధికారులు, అసలు ఏ పనులకు అనుమతి తీసుకున్నారు? గర్భగుడిని ముట్టుకోకుండా గోపుర శిఖరాన్ని తొలగించేందుకు అనుమతి ఇచ్చారా? పీఠం నుంచి లిఖితపూర్వక అనుమతి పొందారా? అనుమతి పత్రాలను ప్రజలకు ఎందుకు చూపించడం లేదు? అని నిలదీశారు. ఈ వ్యవహారంపై వాస్తవాలు తెలుసుకునేందుకు బీజేపీ నాయకులు స్వయంగా శృంగేరి వెళ్లి పీఠాధిపతులను కలిసి వివరాలు తెలుసుకుంటామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతుల పేరును ఉపయోగించుకుని ఇక్కడ జరుగుతున్న తప్పిదాలకు వారిని బాధ్యులుగా చూపించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

రాజన్న ఆలయం ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు.. హిందూ సమాజం విశ్వాసానికి ప్రతీక! స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు, ఆలయ అధికారులు ఒక విషయం గుర్తుంచుకోవాలని గోపి అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్, పొన్నాల తిరుపతిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రెగుల సంతోష్ బాబు, పట్టణ కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ సాబీర్, రుద్రంగి మండల అధ్యక్షులు కర్ణబత్తుల వేణుగోపాల్, చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు వంతడుపుల సుధాకర్, మల్లారం తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సందేవేని రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ పేరుతో దేశ వ్యతిరేక శక్తులకు వేదిక కల్పించడంపై బీజేపీ ఆగ్రహం

విదేశీ రాజకీయ ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్‌కు బీజేపీ నేతల ఫిర్యాదు..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భారత్ సమ్మిట్ -- 2026లో భారతదేశ సార్వభౌమాధికారానికి, జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న విదేశీ రాజకీయ ప్రతినిధులపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గార్లు వరంగల్ పోలీస్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత్ సమ్మిట్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ ప్రయోజనాలకు విరుద్ధమైన భావజాలాలు, భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ధోరణులు ప్రదర్శించడం తీవ్ర ఆందోళనకరమని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యం, దేశ సార్వభౌమాధికారం, జాతీయ సమగ్రత వంటి అంశాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, విదేశీ ప్రతినిధులు భారతదేశంపై చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అభ్యంతరకర వ్యాఖ్యలను అధికారులు తీవ్రంగా పరిగణించాలని కోరారు. సదస్సులో పాల్గొన్న ప్రతినిధుల వ్యాఖ్యలు, ప్రసంగాలు, కార్యక్రమానికి సంబంధించిన అంశాలను పరిశీలించి, చట్ట ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాల హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, రాజకీయ ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరమని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు, అవినీతి ఆరోపణలు, కమీషన్ల వ్యవహారాలపై వస్తున్న విమర్శలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని వినియోగించడం తగదని, ప్రజాస్వామ్య వ్యవస్థలను, దేశ గౌరవాన్ని కాపాడేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుందని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మారెడ్డి, డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, పులి సర్వోత్తం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, జయంతి లాల్, సంద్ర మధు, రాంచంద్రరెడ్డి, పోనుగోటి వెంకట్ రావు, మందోటి మహేందర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన చేయూత పింఛన్ల పంపిణీ..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్ మంజూరు పత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ... పోతంగల్ మండలంలో పింఛన్లు మొత్తం 447 అందులో భర్త చనిపోయిన వారికి 299 , వికలాంగులకు 64 . ఒంటరి మహిళలు 77 . గీత కార్మికులకు 4. పేదలకు, అభాగ్యులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా భర్తలు ఎక్కువగా చనిపోవడం అనే విషయంపై మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కువ కిరాణా షాప్ లలో మద్యం అమ్మడం ద్వారా చాలామంది 40 సంవత్సరాల లోపు యువకులు మద్యానికి బానిసలై పెద్ద మొత్తంలో యాక్సిడెంట్లు జరుగుతూ చనిపోయి కుటుంబానికి మగదిక్కు లేకుండా జరుగుతుందని ఆ విషయం ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగులుతుందని అందు నిమిత్తం తక్షణమే ప్రతి బెల్ట్ షాపుల పైన చర్య తీసుకోవాలని వెంటనే బెల్టు షాపులు బంద్ చేయించాలని హెచ్చరించారు నిజాంసాగర్ లో నీరు నిల్వ ఉన్న బోరు నీరును ఆధారం చేసుకుని తగిన పంట వేసుకోవాలని మాత్రమే ప్రభుత్వం సూచించిందని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో వరి ఎక్కువగా పండే నియోజకవర్గం ఏదైనా ఉంది అంటే అది బాన్సువాడ నియోజకవర్గమై అని చెప్పారు బాన్సువాడ నియోజకవర్గంలో మొత్తం 25 వేల గృహనిర్మానాలు అవసరం ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో 11,000 వేలు గృహ నిర్మాణాల్లో చేపట్టామని ఈ ప్రభుత్వంలో 5000 వేలు ఇండ్లు మంజూరు చేసి తీసుకొచ్చామని మన నియోజకవర్గంలో ఇంకా 5000 నుంచి 6000 వేలు గృహ నిర్మాణాలు తీసుకొస్తే ఇల్లు లేని పేదవారు ఎవరు కూడా నియోజకవర్గంలో ఉండరని చెప్పారు ఈ సందర్భంగా కూరగాయలు ఇంటి వద్దనే పండించుకొన్ని తిన్నట్టయితే మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకున్న వారవుతామని తెలిపారు ప్రతినెలా సకాలంలో పింఛన్ అందుతుందని భరోసా ఇచ్చారు.

పింఛన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ జీవన భృతికి ఈ పింఛన్ ఎంతో ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రభుత్వ అధికారి పి ఆర్ డి సాయన్న, మండల అధికారులు ఎమ్మార్వో సందీప్, ఎంపీడీవో చందర్ నాయక్, స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమన్లు, ఉప సర్పంచ్ నబీ,మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ , ఎజాజ్ ఖాన్ , మాజీ ఎంపీటీసీ కేశవ వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేరడి గంగాధర్, ధనరాజ్ ,సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు,పాల్గొన్నారు.

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన కాటారం డీఎస్పీ

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి.. సిబ్బందికి డీఎస్పీ సూచనలు



మహదేవపూర్, ప్రత్యక్ష సాక్షి

మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షికసందర్భంగా కాటారం డీఎస్పీ సూర్య నారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, క్రైమ్ రికార్డులు, కేసు డైరీలు (సీడీ ఫైల్స్), పెండింగ్ కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బంది పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. స్టేషన్ రికార్డులు, కేసు డైరీలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ చేపట్టడంతో పాటు గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ వార్షిక తనిఖీలో మహదేవపూర్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నంచర్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో తెలంగాణ తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అతని వెంట ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర తిరుపతి లింగాల తిరుపతి కొత్త శ్రీనివాస్ సాయిళ్ళ రాకేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు

రౌడీషీటర్‌పై నగర బహిష్కరణ నోటీసులు

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

ప్రజాశాంతి, భద్రతకు విఘాతం కలిగిస్తూ వరుస నేరాలకు పాల్పడుతున్న బొల్లం అంజనేయులు అలియాస్ అంజిపై రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేసిన బహిష్కరణ నోటీసులను మంగళవారం రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతం లో అంజనేయులు చేసిన నేరాలపై కేసులు నమోదయ్యాయి. హత్య కేసు, హత్యాయత్నం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. గతంలో అతనిపై రౌడీషీట్ తెరిచి నిఘా ఉంచినప్పటికీ, అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా నగర బహిష్కరణ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు నెలల పాటు బహిష్కరించేందుకు ప్రతిపాదిస్తూ నోటీసులు జారీ చేయడం జరిగిందని ఎస్ ఐ శ్రీధర్ తెలిపారు.



గ్రంథాలయాల్లో కవులకు ఘన సన్మానం..

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండ వారి ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు జరుగుతున్నటువంటి వారోత్సవంలో భాగంగా మంగళవారం రోజున కవి సమ్మేళన పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో 15 మంది కవులు పాల్గొన్నారు వరంగల్ నగర లో గల రంగసాయిపేట ప్రాంతానికి చెందిన డాక్టర్ దోమల బిక్షపతి పాల్గొన్నారు వారు కవిత్వాన్ని చదివి వినిపించారు అనంతరం కవులను ఘనంగా గ్రంథాలయ సంస్థ వారు ప్రశంస పత్రాలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అజీజ్ ఖాన్, కార్యదర్శి ఏ సరిత మరియు కవులు మేధావులు తదితరులు పాల్గొన్నారు



రోగ నిరోధకతను పెంచే ఆహారమే మేలు..



వేసవిలో ఎండ వేడి తగలకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నామో.. వర్షాకాలంలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. వర్షాకాలంలో చిటపట చినుకుల మధ్య వేడివేడిగా ఏమైనా చిరుతిళ్లు తినాలనిపిస్తుంది. కానీ.. శరీరానికి పోషకాలు అందించే, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం, పండ్లు తినడం ఉత్తమం. పైగా ఇది సీజన్ మారటంతో జ్వరం, జలుబు, అలర్జీ, ఇన్‌ఫెక్షన్, అజీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. వీటినుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే శరీరానికి శక్తి అవసరం. వ్యాధినిరోధక శక్తి అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో మన ఆరోగ్యానికి ఎంతో అవసరం కూడా. అందుకు తినాల్సిన పండ్ల గురించి తెలుసుకుందాం.

నేరేడు: సీజనల్‌గా వర్షాకాలంలో నేరేడు పండ్లు విరివిగా లభిస్తున్నాయి. వీటిలో కేలరీలు తక్కువ. ఇనుము, ఫోలేట్, పొటాషి యం, విటమిన్లు ఎక్కువగా ఉండటంతో బరువు తగ్గాలనుకునే వారికి ఇవి మంచి చాయిస్. అజీర్తిని తగ్గిస్తాయి కూడా.

చెర్రీస్ : వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే పండ్లలో చెర్రీస్ ఒకటి. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగాఉండే పండ్లు ఇవి. మెదడుపై ఒత్తిడి తగ్గించి ప్రశాంతతకలిగేలా చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లనుంచి కాపాడుతుంది.

అరటిపండ్లు : విటమిన్స్ ఎక్కువగా ఉండే అరటిపండు ఎంతో ఆరోగ్యం. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్తి సమస్యలను పోగొడుతుంది. పిల్లలకు అరటిపండ్లు చాలా మంచివి. రోజుకో పండైనా తినిపించాలి. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది.

యాపిల్ :వర్షాకాలానికి తగ్గట్టు శరీరంలోయాక్టివ్ నెస్ కాస్త నెమ్మది స్తుంది. దీంతో శరీరంలో జరిగే జీవక్రియ వేగం కూడా తక్కువగా ఉంటుంది. వీటిని అధిగమించేందుకు యాపిల్ పండు ఉత్తమం.

రేగు : వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి. ఫ్లూ, జలుబు వంటి ఇన్ ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది.

దానిమ్మ: ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తం పడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ రోజుకొక పండైనా తింటే ఆరోగ్యంగా ఉంటారు.

బొప్పాయి : విటమిన్ 'సి' అధికంగా లబించే పండు బొప్పాయి. ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు పదార్థం ఎక్కువ. కాస్త మితంగా తీసుకోవడం ఉత్తమం.

పాటించాల్సిన జాగ్రత్తలు ఇవే..: తగినంతగా నీరు (హైడ్రేషన్) : వర్షాకాలంలో తగినంత నీరు త్రాగాలి. తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ శరీరానికి నీరు అవసరం. వర్షం వల్ల వచ్చే అధిక తేమ కారణంగా డీహైడ్రేట్‌కు కారణం అవుతుంది. రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగడం ద్వారా హైడ్రేట్‌గా ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు.

కషాయాలు, డ్రింక్స్: వర్షాకాలంలో అల్లం, హెర్బల్ టీలు, సూప్‌లు తాగాలి. ఇవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయి. అంతేకాకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గ్రీన్ టీ, చమోమిలే హెర్బల్ టీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

సీజనల్ ఫ్రూట్స్: సీజన్‌లో లభించే పండ్లను తినాలి. యాపిల్స్, బేరి, దానిమ్మ, నారింజ పళ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లు ఆరోగ్యకరమైన రోగ నిరోధక వ్యవస్థను పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లను నిరోధిస్తాయి.

విటమిన్ సి: రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహారంలో విటమిన్ సి ఉండే ఆహారాన్ని తినాలి. నిమ్మకాయలు, నారింజ పండ్లు, ద్రాక్ష పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. బ్రకోలీ, బెల్ పెప్పర్స్, కివీస్‌లో కూడా విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధుల నుంచి కాపాడుతాయి.

సమతుల భోజనం : వర్షాకాలంలో తేలికపాటి, సమతుల ఆహారం తీసుకోవాలి. లీన్ ప్రోటీన్స్, తణధాన్యాలు కలిసి ఉండే భోజనాన్ని తినాలి. వోట్స్, క్వినోవా, బ్రౌన్ రైస్ వంటివి తినాలి. చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రోటీన్స్ ద్వారా కండరాలు పెరుగుతాయి. కూరగాయలలో ఉండే ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉల్లిపాయలు, వెల్లుల్లి : వెల్లుల్లి, ఉల్లిపాయలు సహజంగా యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా, వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుంచి ఇవి రక్షిస్తాయి.

స్ట్రీట్‌ఫుడ్స్ వద్దు : వర్షాకాలంలో బయటి ఫుడ్స్ తినకుండా ఉండటం మేలు చేస్తుంది. వాతావరణ మార్పుల కారణంగా బయటి ఫుడ్స్ ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయి.


కలుషిత ఆహారాన్ని తినొద్దు: మనం తీసుకునే ఆహారంపైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. శరీరానికి సరైన పోషకాలు అందించకపోతే చాలా రకాల ఇబ్బందులు తలెత్తుతాయి. ఏటేటా ప్రపంచ వ్యాప్తంగా కలుషిత ఆహారం సమస్య తీవ్రమవుతోంది. ప్రపంచ జనాభాను కలుషిత ఆహారం తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. మన దేశంలో 527 రకాల ఆహారాలు కలుషితం అవుతున్నాయని వివిధ నివేదికలు పేర్కొంటున్నాయి.

అసలు ఆహారం కలుషితం అంటే ఏమిటి? ఎన్ని రకాలు? తీసుకోవాల్సిన నివారణ చర్యలేమిలో తెలుసుకుందాం..

ఆహారం ఎలా కలుషితం అవుతుందంటే...: ఆహార ఉత్పత్తుల్లోకి బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, రసాయనాలు లేదా టాక్సిన్లు వంటి హానికరమైన పదార్థాలు,జీవులు ప్రవేశిస్తూ అవి కలుషితమవుతాయి. ప్రాసెసింగ్, రవాణా, స్టోరేజ్ వంటి ఏదో ఒక దశలో ఆహార ఉత్పత్తులు కలుషితం అవుతున్నాయి. మనదేశంలో కలుషితమవుతున్న ఆహారాల జాబితాలో ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులు, మాంసం, సుగంధ ద్రవ్యాలు, ప్యాక్డ్ స్నాక్స్ వంటివి ఉన్నాయి. ఈ ఆహారాలు వివిధ రోగ కారకాలు లేదా రసాయనాలతో కలుషితం కావొచ్చు. వీటిని ఆహారంగా తీసుకుంటే రోగాల తీవ్రత పెరుగుతుంది.

పరిశుభ్రత పాటించకపోవటమే కారణం: ఆహారం కలుషితం కావటానికి అనేక కారణాలున్నాయి. పారిశుధ్యం లేకపోవటం, సరైన పరిశుభ్రత పద్ధతులు పాటించకపోవటం, ఫుడ్ ప్రాసెసింగ్ సరిగ్గా చేయకపోవటం, నిల్వ, రవాణా సమయంలో జాగ్రత్తలు తీసుకోకపోవటం కూడా ప్రధాన కారణాలే. అలాగే పురుగు మందుల అధిక వినియోగం వల్ల కూడా ఆహార పదార్థాలు కలుషితమవుతున్నాయి.


కష్ట పడితేనే ఫలితం



గంగాపురంలో నివసించే రంగయ్య సోమరిపోతు. 'కష్ట పడకుండా కడుపు నిండి పోవాలనుకుంటాడు. ఒకరోజు 'ఇంట్లో సరుకులన్నీ నిండుకున్నాయి. గంజి కాచుకోవడానికి కూడా తిండి గింజలు లేవ'ని భార్య బాధ పడింది. ఊరి చివర కొండ మీద మహిమ గల ఆకుపచ్చరాయి ఉంటుందని ఆ ఊర్లో ఎప్పటి నుండో ఓ పుకారు ఉంది. ఆ మహిమ గల రాయిని ఎలాగైనా దక్కించుకుని కోరినవన్నీ ఉన్నచోటుకే తెప్పించుకోవాలని రంగయ్య కొండ ఎక్కాలని నిర్ణయించుకుని, ఇంటి నుంచి బయటికి వచ్చాడు. కొండ ఎక్కడం ప్రారంభించిన రంగయ్యకి అక్కడే ఉన్న ఒక ముసలి గొర్రెల కాపరి కనిపించాడు. అతన్ని అడిగి ఆ రాయి ఉన్న చోటుకి వెళ్దామనుకున్నాడు. 'మహిమ గల ఆకుపచ్చ రాయి ఉండే చోటు చూపించమ'ని తాతని అడిగాడు. రంగయ్య స్వభావం ఆతాతకి అర్థమైంది.

'కొండ పైకి చేరితే అక్కడ చాలా నల్ల రాళ్లు ఉంటాయి. అవన్నీ చిన్నగా ఉంటాయి. వాటి మధ్యలోనే నువ్వు వెతుకుతున్న ఆకుపచ్చని రాయి, మెరుస్తూ ఉంటుంది. అయితే కాళ్ళు తగలగానే, ఆ కనిపించే నల్లని రాళ్లు, రెట్టింపుగా పెరిగి పోతాయి. చేతి వేళ్ళు తగిలితేనే అవి మాయం అవుతాయని విన్నాను. కాబట్టి నువ్వు పైకి వెళ్లి ఆ నల్లని రాళ్లని చేతుల్తో ఎత్తి పారబోయి. అప్పుడు వాటి మధ్యలో నువ్వు వెతుకుతున్న ఆకుపచ్చ రాయి దక్కుతుంది' అని చెప్పాడు. తాత చెప్పినట్లుగా రంగయ్య ఆవైపు వెళ్లాడు. అక్కడ చిన్న చిన్న నల్లని రాళ్లు చాలా కనిపించాయి. వాటిలో ఎక్కడ కాలు వేస్తే అక్కడ మరింత లోతుకి కాలు దిగబడిపోతోంది. ఆ రాళ్లల్లో ఆకుపచ్చరాయిని వెతకాలంటే నడుం వంచి చేతుల్తో వాటిని పక్కకి పారబోయాలి. కష్టపడడం ఏమాత్రం ఇష్టం లేని రంగయ్య, చాలాసేపటి వరకు అటూఇటూ ఆ నల్లని రాళ్లల్లోనే నడిచాడు.

అప్పుడే గొర్రెల కాపరి తాత అటువైపు వచ్చాడు. రంగయ్యని చూసి, 'చూడు బాబు.. నీకు ఎవరు చెప్పారో గానీ ఇక్కడ ఏ మహిమ గల రాయీ లేదు. రోజంతా కష్టపడి పనిచేసేవాడు ఇలాంటి రాళ్ల కోసం ఆశపడడు. శ్రమతోనే సంపద సృష్టించుకోవాలనుకుంటాడు. ఆ సత్యం నువ్వు గ్రహించనంత కాలం, ఇదిగో ఇలాగే ఈ రాళ్ల మధ్య లేని ఆకుపచ్చ రాయి కోసం వెతుకుతూనే ఉంటావు' అని చెప్పాడు. రంగయ్యకి తాత మాటలు బాగా అర్థం అయ్యాయి. తన తప్పు తెలుసుకుని, ఆ రోజు నుండి కష్టపడి పనిచేయడం మొదలుపెట్టాడు.





హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే

ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !





(హైదరాబాద్)

సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

లక్నవరం సరస్సు..: నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

డిండి..: నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

కొండపోచమ్మ: నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

అనంతగిరి: ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది.ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

కీసరపోదాం..: ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు..'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

రాచకొండ కోట..: నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి.

శ్రీరాం సాగర్..: హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు.

శ్రీశైలం..: ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి.

ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చర వంటివి ఉన్నాయి.

నల్లమల అడవులు..: నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.


సిటీ చుట్టూ థీమ్‌లు..: ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం. 13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

అబ్బురపరిచే పార్కులు..: హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌన్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.





ఎవరి ప్రత్యేకత వారిది



ఒక పంట కాలువలో నిగర్వి అనే కప్ప, గర్విష్ఠి అనే చేప నివసిస్తున్నాయి. వారిద్దరూ స్నేహితులే కానీ గర్విష్ఠికి ఈదటంలో తనని మించిన వారు లేరని నిగర్వితో చాలా సార్లు గొప్పలు చెప్పేది. చాలా సార్లు అలాఅనడం చూసిన తర్వాతఒకసారి నిగర్వి ఇలా అంది. 'ఈ పంట కాలువ ఇలా కిందికి ప్రవహిస్తుంది కదా, ఇక్కడ నుంచి మనం బయలు దేరి పంటకాలువ మలుపు వరకు వెళ్ళి తిరిగి మనం ఇక్కడకు ఎవరు ముందుకు చేరుకుంటారో వారే గొప్ప, సరేనా' అంది.

'ఓస్! అదెంత పని, ఇప్పుడే బయలుదేరుదాం' అని పోటీకి సిద్ధమైంది గర్విష్ఠి. ఇద్దరూ అలా ఆ పంట కాలువలో నీటి ప్రవాహం దిశగా ఈదడం మొదలుపెట్టారు. నీటి ప్రవాహం వాలుగా ఉండటంతో కప్ప కన్నా వేగంగా చేప ఈదుతూ మలుపు వద్దకు చేరుకుని తిరిగి ప్రవాహానికి ఎదురీదడం మొదలుపెట్టింది కానీ ఇంతకుముందు అంత వేగంగా ఈదలేక నెమ్మదిగా ఈదటం మొదలు పెట్టింది.

ఈలోపు మలుపు వద్దకు చేరుకున్న కప్ప ఈసారి ప్రవాహానికి ఎదురీదడం కాకుండా పెద్ద పెద్దగా గెంతుతూ సునాయాసంగా తిరిగి బయలుదేరిన ప్రదేశానికి చేరుకుంది. కాసేపటికి అక్కడకు చేరుకుని ఓడిపోయానని ఒప్పుకుంది గర్విష్ఠి.

'చూసావా మిత్రమా! ప్రతి జీవికి ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. నేను నీలాగ ఈదలేకపోవచ్చు అలాగే నీవు నాలాగ గెంతగలవా? అందుకే మనకుండే ప్రత్యేకతమ చూసుకుని గొప్పలు చెప్పుకోకూడదు' అని హితబోధ చేసింది నిగర్వి. దాంతో తన తప్పుని తెలుసుకుని 'ఇకపై గొప్పలు చెప్పన'ని హామీ ఇచ్చింది గర్విష్ఠి.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమం : మున్సిపల్ కమిషనర్

టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం (ఐకెజెబిపి) నమోదు కార్యక్రమం సందర్భంగా పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ రెడ్డి తెలియజేయునది ఏమనగా, ఈ పథకం కింద 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి కుటుంబం నుండి కుటుంబ పెద్ద లేదా ఒక కుటుంబ సభ్యుడు నమోదు చేసుకోవడానికి అర్హులు రేషన్ కార్డు ఉన్నవారితో పాటు రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ప్రతిని సమర్పించవలెను.



ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు సంబంధించిన స్థలం, తేదీ మరియు సమయ వివరాలను తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలియజేయడం జరుగుతుంది. కావున అర్హులైన పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి, నమోదు కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని సందర్భంగా తెలియజేస్తున్నారు

విశ్వహిందూ పరిషత్ మంథని ఆధ్వర్యంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు..

టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలో గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ మంథని ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో గోపూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలమాలలతో అలంకరించి, హారతులు సమర్పించారు. అనంతరం గోమాతకు పూజలు చేసి గోమాత ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ గోమాత భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీక అని, హిందూ సంప్రదాయంలో గోమాతకు విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. గోవులను పూజించడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గోసంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విశ్వ హిందూ పరిషత్ మంథని ప్రకండ అధ్యక్షులు రావుల సతీష్ పిలుపునిచ్చారు. గోమాతను కాపాడుకోవడం అంటే మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడమేనని తెలిపారు..

ప్రతి ఇంట్లో గోమాత పట్ల భక్తిభావం, గోసేవా దృక్పథం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా సహా కార్యదర్శి అడిగొప్పుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, ..మంథని ప్రకండ కార్యదర్శి నామనీ



నాగేష్,సత్సంగ్ ప్రాముఖ్ కొమురవెల్లి హరిష్ గుప్తా.ఉపాధ్యక్షులు మాదాడి నరేందర్ రెడ్డి.కొమురవెల్లి సత్యనారాయణ.బోట్ల ఆంజనేయులు.సహకార్యదర్శులు.గుండా శ్రీనివాస్.గాజుల సురేష్ వడ్ల కొండ శ్రావణ్ మందిర్మట్ ప్రాముఖ్ మెడగొని రాజమౌళి గౌడ్..గోరక్షా ప్రముఖ్ నూక శ్రీనివాస్.ప్రచార ప్రాముఖ్ తూర్పాటి రాము కార్యకర్తలు, ఏళ్లంకి హరిష్ .నిమ్మతి శ్రీనివాస్.బొడ్డు వెంకటేష్. మాచిడి శ్రీధర్ గౌడ్, కొమురవెల్లి కిరణ్.శివ.సాయి. వడ్లకొండ శంకర్.బండారి ప్రసాద్. లక్ష్మీనారాయణ స్వామి దేవాలయము పూజారి ప్రసాద్. చైర్మన్ తిరుమలేశ్ ..మహిళా మాతలు. సునీత. గాదెలావణ్య,ఉష టీచర్,భజరంగ్దల్ కార్యకర్తలు మరియు మంత్రపురి హిందూ బంధువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సాదర్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షునిగా భూకం సాయి కిరణ్ ఏకగ్రీవ ఎన్నిక

సాధర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

నూతన మండల అధ్యక్షులు సాయికిరణ్ యాదవ్



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సాధర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన,సామాజిక సేవకులు ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆరవ వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ యాదవ్ కు మరో పదవి వరించింది. సుల్తానాబాద్ మండల సాదర్ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గ ఎంపికలో 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ యాదవ్ ను మండల అధ్యక్షుడిగా కమిటీ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షుడుగా ఓజ్జ సతీష్ యాదవ్ , క్యాషియర్ గా మాజీ కౌన్సిలర్ కూ కట్ల గోపి యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు, సభ్యులు నూతన కార్యవర్గంపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు క్యాషియర్లకు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సాదర్ ఉత్సవ కమిటీ ఐక్యతతో, సంప్రదాయాలను కాపాడుతూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా నూతనంగా సాధర్ సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, మాట్లాడుతూ తనపై నమ్మకంతో కుల పెద్దలంతా ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించి, ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సాదర్ ఉత్సవాలను నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా సంస్కృతిసాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా నిర్వహిస్తామని భాకం సాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ ఎన్నిక పట్ల పలువురు, సంఘం పెద్దలు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పద్యం తెలుగువారి సొంతం..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

ప్రపంచంలోని ఏ భాషల్లో లేనిది పద్యమని,పద్యం మనకు గౌరవాన్ని ఆపాది స్తుందని, అలాంటి పద్యం తెలుగువారికి మాత్రమే సొంతమని ప్రముఖ పద్య కవి, తెలుగు విశ్వవిద్యాల యం కీర్తి పురస్కార గ్రహీత డా.నలవోలు నరసింహారెడ్డి అన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ఫిలింభవన్ లో ఉదయం వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షత న జరిగిన సాహిత్య సభకు హాజరై రైతుకవి సింగిరెడ్డి రాజిరెడ్డి రచించిన నీలకంఠ శతకం మరియు ఎన్టీపీసీ విశ్రాంత మేనేజర్ రేగుల చంద్రయ్య రచించిన రేగు పూల పరిమళాలు రెండు పుస్తకాల్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్నయ, పోతన తదితర కవులు సమాజ హితం కోసమే పద్య రచనలు చేశారని ప్రస్తుత కవులు కూడా సామాజిక ప్రయోజనం కోరి ఈ శతకాలను రచించారని అన్నారు.ఏ రాష్ట్రం వారు , వారి మాతృభాషను ప్రేమిస్తారని, అధికారులు మాతృభాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపు తారని కాని మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఆంగ్లంలో జరపడం బాధాకరమని అన్నారు.అతిథిగా విచ్చేసిన ప్రముఖ పద్యకవి తిప్పారపు లక్ష్మీనర్సయ్యాచారి మాట్లా డుతూ ఇద్దరి రచనల్లో కొన్ని సామ్యాలున్నాయని, అందుకే ఇరువురిని జంట కవులని అభివర్ణించారు. మరొక అతిథి వేములవాడ ద్రోణాచారి మాట్లాడుతూ ఇద్దరు కవులు కూడా సమాజాన్ని చాలా బాగా చదివారని, సమాజానికి చక్కని సందేశాలతో కూడిన పద్యాలనందించారని తెలిపారు.లోకంలో నీతిని, విలువలను పెంపొందించే విధంగా,కంఠస్థం చేయ డానికి అనువుగా సింగిరెడ్డి రాజిరెడ్డి రాసిన నీలకంఠ శతకంలోని పద్యాలు న్నాయని, జనసామాన్యులు వాడే పదాలతో పద్యాలు రచించారని ప్రధాన వక్త సామల కిరణ్ పేర్కొన్నారు. మరొక వక్త కె.యస్. అనంతాచార్య రేగుల చంద్రయ్య రాసిన రేగుపూల పరిమళాలు పుస్తకాన్ని పరిచయం చేస్తూ మనిషి ఎప్పుడూ సకారాత్మకమైన ఆలోచనలు కలిగి ఉండాలని,చక్కని ప్రబోధాత్మకమైన పాదాలతో కూడిన పద్యాల పరిమళాలను సమాజానికి అందించారని,ప్రతి ఇంటిలో ఉండదగిన పుస్తకమని అన్నారు.కవి ఉపాధ్యా యుడు తడిగొప్పుల కుమారస్వామి ఆహ్వానం పలికిన సభకు సమైక్య సాహితీ అధ్యక్షులు మాడిశెట్టి గోపాల్, గంప ఉమాపతి, బొమ్మ కంటి కిషన్ ,రాము ఇటిక్యాల, పెద్దిరాజు సత్యనారాయణ రాజు, అన్నాడి గజేందర్ రెడ్డి మేడి చంద్రయ్య, పాక రామ్మోహన్, ఆర్. ఉదయ్ కుమార్,జనశ్రీ జనార్ధన్, కసిరెడ్డి వెంకటరెడ్డి, నగునూరి రాజన్న, మంచికట్ల లక్ష్మణ్, గూడూరు మల్లారెడ్డి, రుద్ర రవిందర్ శతక కర్తల బంధువులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి కోసం భూమి పూజ

ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

జగిత్యాలలో క్యాంపులో స్థలంలో భూమి పూజ బంజారా సంఘ నాయకులు బుక్క నందు నాయక్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి కట్టడం కోసం భూమి పూజ కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగావిశ్వకర్మ జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొందు కూరి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ జగిత్యాలలో క్యాంపులో స్థలంలోబంజారా సంఘ నాయకులు బుక్క నందు నాయక్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సంత్ సేవా లాల్ మహారాజ్ గుడి కట్టడం కోసం మంగళవారం శంకుస్థాపన చేశారు.

అనంతపూర్ జిల్లాలో తేదీ 15 ఫిబ్రవరి 1739లో జన్మించిన సంత్ సేవాలాల్ మహారాజు దైవభక్తి కల వాడు బ్రిటిష్ ఆ వారిని ఎది రించి బంజారా కు ప్రజలను ప్రేమతో చూసుకుంటూ గోవులను



పెంచడంలో ప్రజ లకు వివరించేవారు. బంజారా నాయకులు సంఘ నాయకులు సర్పంచులు జిల్లా కార్యవర్గ సభ్యులు బొందుకూరి శ్రీనివాస్ చారి సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో బీఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల పరస్పరం దాడి..



డి సుధాకర్ ప్రత్యక్షసాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహౌపట్టణంలోమంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మున్సిపల్ కార్మికులను స్వంతనికి వాడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి పిలుపు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దీంతో రెండు పార్టీ వర్గాల కార్యకర్తలు ఒకరి పై ఒకరు దాడిహౌ ఉద్రిక్త వాతావరణం నెలకొంది కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో రెండు పార్టీల మధ్య వివాదం మరింత ముదిరిందిహౌహౌఎమ్మెల్యే నివాసం వద్ద ఉద్రిక్తత కొనసాగుతుండటంతో పట్టణంలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొందిహౌఎమ్మెల్యే సంజయ్ నివాసం వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు ఇంటి ముట్టడికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారుహౌబీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య హౌఇరు పార్టీల నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందిహౌహౌపరిస్థితిని అదుపు చేయడానికి మెట్‌పల్లిహౌహౌపోలీసులు తీవ్రంగా శ్రమించారు రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీశాయి.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మండలం లోని రాములపల్లి గ్రామానికి చెందిన శనిగరపు అంజయ్య కి మంజూరు అయిన రెండు లక్షల రూపాయల చెక్కును,అదే విధంగా నిరటి లక్ష్మీరాజం కి మంజూరు అయిన నలభై వేల రూపాయల చెక్కును పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కడారీ తిరుపతి మాట్లాడుతూ పేదలు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి చేకూర్చుతుందని ఇట్టి అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కు అందజేసిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తి రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాకల మల్లయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దికొండ మహేందర్,నాయకులు సంధి మల్లారెడ్డి,కట్ల సత్తయ్య, సుంకే హమ్మయ్య తదితరులు ఉన్నారు.

మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తాం మున్నూరు కాపు సంఘం నాయకులు..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పిజి లాంటి కోర్సులకు సంబంధించి 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరికీ మెరిట్ స్కాలర్షిప్ అందజేయడం జరుగుతుందని డిసెంబర్ 5, వ తేదీ లోపు సంబంధిత దరఖాస్తులను పూర్తి చేసి తమకు అందజేయాలని వాటిని సంఘం ఆధ్వర్యంలో కాచిగూడ మున్నూరు కాపు మహాసభ కార్యాలయానికి పంపించి ఎవరెవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారందరికీ ప్రోత్సాహకాలు అందేటట్టు సంఘం కృషి చేస్తుందని మున్నూరు కాపు నాయకులంతా ఈ కార్యక్రమాన్ని స్థానికంగా ఉండే పాఠశాలలు కాలేజీలు అన్నింటిలోనూ విద్యార్థులకు ఈ పారాలను అందించి ఎక్కువమంది మున్నూరు కాపులకు ఈ అవకాశం ఉపయోగపడే విధంగా కృషి ఉంటుందని గతంలోనూ మన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగాకొనసాగిస్తున్నామని ఇప్పుడు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతుగా పాటుపడుతున్నామని యువ నాయకులంతా ముందుకొచ్చి ఈ దరఖాస్తు లను ఆయా పాఠశాలలోని కుల బాంధవులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అందించేందుకు సేవలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మంచిర్యాల జిల్లా పట్టణ అధ్యక్షులు మిట్ట లచ్చన్న పటేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి పటేల్ కార్యనిర్వాహక అధ్యక్షులు అధ్యక్షులు రాకం సంతోష్ యూత్ అధ్యక్షులు తోట సురేందర్ జిల్లా అధ్యక్షులు అగ్గి సత్తయ్య ప్రధాన కార్యదర్శి పటేల్ గాండ్ల సంజీవ్ పటేల్ పట్టణ నాయకులు బట్టు రాజ్ కుమార్ జాడ క్రాంతి కుమార్ బద్రి సతీష్ నారా లింగయ్య సాతిని శ్రీనివాసరెడ్డి పలువురు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్



బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

రేవంత్ రెడ్డి గారితెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో మంజూరైన గీత కార్మికుల పెన్షన్ పత్రాలను 16 మంది లబ్ధిదారులకు ఈరోజు నంచర్ల గ్రామంలో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ 200 వరకు ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు పేదలకు చేయుత పెన్షన్ మంజూరు చేసి పేదల పెన్నిధిగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని రఘుపతి లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ లింగాల తిరుపతి మేక రాయమల్లు సాయిల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com